# అవనికోపన్యాసం

[మేడమీదవరండాలో పేముకుర్చీమీద కూర్చున్నా. సిగరెట్టుకాల్చుకుంటూ. ఎదురుగా బల్లమీద కాగితాలు కలంకోసం యెదురుచూస్తున్నై. శాస్త్రాలు వాటిని తీసుకోడానికి విజృంభిస్తున్నై కాని హృదయంఆలోచనల నంటియుండావుండి. హిమాలయపర్వతాలంతయెత్తున యూహలు చెలరేగుతున్నై కానిమరుక్షణంలో పతనమౌతున్నై. ఎంతప్రయత్నించినా Theme formation అవ్వే సూత్రంకనపడకుండావుంది, ఇంతలో ఫనధ్వని. ఎవరోచూడాలని యుద్దేశించానుగాని—మధ్య అవని. శక్తిఆలోచనలంతరిస్తాయి. సమాధికి భంగంకలుగుతుంది. భావవీధిని విహరిస్తూ ఆదేవిధంగా కూర్చుండిపోయాను.]

"ఒంటిగా శిబిరంలో, ప్రమీలరాణితో యుద్ధసన్నాహాసక్తై దీర్ఘాలోచనం జేయు అర్జున వీరుడిలాగ."

ఆకంఠస్వరం Her Majesty దే.

"ఛఫ్. నో స్మయ్. నాలో అ గమెజస్టీ చచ్చిపోయిందను కొన్నావా ? ఈసారిగాని టాకీవేషాలతో పోల్చావా చూడు యేంచేస్తానో నిన్ను" Home police officer అవడంచేత శాంతించాను. అదే మరొకరైతే !

"టాకీలో అర్జునపాత్రతో నిమ్మల్నెందుకు పోలుస్తానండి చూడండేనూ ! జైమినిగారి ప్రమీలార్జునీయంలోని అర్జునపాత్ర—"

"అసలా పోలికలు తేవడం యెందుకని ?"

"కానులెండి, మేము పొరపాటునేనా యేమీఅనకూడదు. మీరు పురుషులుగనుక మీ ప్రవర్తనల నేదో విధంగా సమర్థించుకొంటారు. పైగా భావకవులుకూడాను. కవికలానికి అడ్డుండదు. మీహస్తాలలోని కలాలునిశితఖడ్గాలు. నిశితఖడ్గాలతో సమ్యాల లాడడం యెటువంటి దారుణ కృత్యమో మీకలాలతో వేళాకోళం చెయ్యడంకూడా అటువంటిదే అంటాను కాని"

"ఆ ప్రస్థావనంతా నీకెందుకిపుడు ?"

"నాకెందుకులెండి. మాటవరుస కేదో—ఐనా ఏంవ్రాతలండీ అవి. దౌర్భాగ్యపువ్రాతలు. Love technique, free love, Divine Beauty !!! ప్రపంచాని కేమి యుపకారమండీ యివి ? ఏవిధంగా యివి దేశాన్నుద్ధరిస్తైచెప్పండి. వ్రాశేవాళ్ళకి బుద్ధిలేకపోయినా పోనీ ఆసంపాదకుల కేనా—మీయిద్దరికీ, మానాభిమానాలు లేకపోయినా ఆచదివేవాళ్ళకైనా వద్దండీ! ఇంతకీ మీరిఫర్మేటరీ వ్యూస్ పత్రికారూపంగా ప్రచారంచేసి, పాఠకులకి fancy, humour, laugh కల్పించడంకంటే ఉపన్యాసాలవల్ల ప్రచారం సాగించకూడదా చెప్పండీ అంత దేశాన్ని బాగుచెయ్యాలని వుంటేను ?

"చాలా Extremes లో కెళుతూంది వ్యవహారం."

"వున్నమాటంటే వుడుకు యెవరికేనా. రోజుల మహిమలెండి. ఒకర్ని అనవలసిన పనేముంది. నిజమాలోచిస్తే నిష్ఠూరం. గౌరవం-యశస్సు-ధనం అన్నీ కులటలకే. ఆకులటలకే ప్రోత్సాహం. అగ్నిసాక్షిగ పెండ్లాడిన శ్రేయాభిలాషులైన సతీమణులు స్వైరిణీకాంతలకు దాసీజనాలు. దేశం అట్టుడికి నట్లుడుకుతూంటే ఎన్నో కఠినసమస్యలమధ్య యీఖులాసావ్రాతలెందుకండీ ! వాటివల్ల యేమిసౌఖ్యం- ఆనందం- విలాసం- అనుభవింప గలుగుతున్నారో ఒక్కటివ్రేలుమడచి చూపండి. మీరు వ్రాసేవ్రాతలు మీకేమైనా ఉపాధిః గల్పిస్తున్నాయా ? ఎటొచ్చీ మీపేరు పేపర్లలో అచ్చుపడుతోంది. అంతేనా సంతోషం. ఔను. అదీయొక Satisfaction క్రింద లెక్కలెండి. ఎంతోప్రయాసపడి వ్యాసాలువ్రాసి పత్రికలకు (Postage

తగలేశి) పంపి, అనుదినం ఓపికపట్టి తీరాచూస్తే వ్యాసం కనుపడక నిరుత్సాహపడిన వారెందరు లేరు! డబ్బులేకపోతే పోయింది. వస్తేవచ్చింది లేకుంటేలేదు కాని ఆ పేరుకోసమైనా—"

"ఇవన్నీ నిన్నెవరడిగారని యిపుడు—"

"అడిగితేమాత్రం నాకెందుకండీ యివన్నీ. పీసమైనా సంపాదన లేకపోవడం సరికదా సర్వ సాహిత్యసమావేశాలకి, మండలిచందాలకి, పోస్టేజిఖర్చులకి డబ్బుతగలెయ్యడం! ఏమైనా అంటే అదొకపెద్ద ఆర్ట్ అనీ, ఆ ఆర్ట్ నెపుడూ చంపకూడదనీ, దానెప్పుడూ డివిలప్ చేస్తూ యుండాలనీ ఉపన్యాసం. ఇంట్లో కాశంతపని చూడ్డానికైనా వీల్లేదుగదా!

"నీకేంపనిలేదా యేమిటి యింట్లో?"

"లేకేమండీ. కావలసినంతపని. చేతినిండా పని. క్షణక్షణానికి మీకు తేనీరు అందిస్తూండడం, రెండేసిపంక్తులు వ్రాసి చింపిపోస్తూన్న కాగితాలపోగులు యెప్పటికప్పుడు యెత్తేస్తూండడం, నిముషనిముషానికి మీరుతగలేశి పారేస్తూన్న సిగరెట్లు తీసి శుభ్రం చెయ్యడం- లేకేమిటెండి. పని దివ్యంగా వుంది. ఇంతకన్న కావలసిన పనేముంది."

"నీవువచ్చిన పనేమిటో చెప్పు"

"రాచకార్యా లేమీలేవుకాని, ఎందుకండీ అకారణంగా దేహారోగ్యం చెడగొట్టుకుంటారు? ఇరవై నాలుగు ఘంటలూ మరు సభానంతరం సుబోధన యోధులులాగ తీవ్రదీర్ఘాలోచన! నిత్యం తేనీళ్ళ ఖర్మం!! రావణాసురుని కాష్టంలాగ యెడతెరిపి లేకుండా సిగరెట్లుపీల్చి పారేస్తూండడం!!!—గుండె యెంతసేపండీ యెండిపోవడం. ఇంతకీ అపాడు Poetic Instincts అనేవి—! దానికితోడు కుక్కగొడుగుల్లాగ అపత్రికలుకూడా అట్లాగునే మీకోసమే బయల్దేరుతున్నట్లున్నై చూస్తే. పై పాకెట్టుబడి వుంటే మీకు యెన్ని వేషాలు వేసినా వద్దనను. చూడండీ! ఇన్నాళ్ళయింది. ఏపత్రికా సంపాదకుడేనా మీరుయిచ్చిన ఒక్కవ్యాసానికైనా సిగరెట్, టీ, కాగితాలఖర్చు. పైసావచ్చే సూత్రంలేదు కాని యింట్లోంచి తీసికెళ్ళి తగలెయ్యకం! వేయిల్లాలు హర్షిస్తుందండీ?

"అవన్నీ Unconcerned affairs నీకు"

"నాకు దేనితోనూ Concern లేదులెండి. కళ—సౌందర్యపిపాస-ఉపాసన, మీకు కూడు గుడ్డా యిస్తుంది!!! సహభాగిని నవడంచేత, శ్రేయోభిలాషిని గనుక, యింతదూరం చెప్పాను. మరొకరి కేంకావాలో చెప్పండి. ఇంకొకరితో చెప్పమంటేమాత్రం నేను చెప్తానా? ప్రభుత్వం! దాని తీవ్రశాసనం యీ భావకవుల్ని భావకవుల పత్రికల్ని యెదుర్కొంటే బాగుండిపోయేది."

Her Majesty వరసచూస్తే నానిమిత్తం ప్రభుత్వాన్ని, పత్రికా సంపాదకుల్నీ Sue చేస్తుందేమో Damages & Compensation కోసమని అభిప్రాయపడ్డా. ఇంకేమీ లాభంలేదనుకొన్నా. కట్టెను యివతల నేను—అవతల ఆవిడ ఆవిధంగా కూర్చుంటే కట్టెను లెక్చరు కంతముండదని నెమ్మదిగాలేచి అవతః క సమీపించా.

"కథావాఙ్మయం లోని స్త్రీపురుషులలోనే Reform, culture, advancement ఒకటేమిటిఅన్నీ వున్నాయి. దానికి Opposite అంతా అవివాత్రికే వాళ్ళని చదివేవాళ్ళని ఆశ్రయించై. అవి నీతికరమైన భావాలు! దురుద్దేశాలు!!

క్రూరకరమైన ఆశయాలు!!! పవిత్రమైన తెనుగు తల్లిని పణ్యాంగనలాగ —. సంఘానికి Evil-Doers ! ”

ఇక ఊరుకోలేక అవనిక తొలగించి ఆమె హస్తాన్నదిమి పట్టుకొన్నాను. ఆమెతనూలత కంపించింది.

“ ఏమిటీ యుపన్యాస ధోరణి యిందాకట్నుంచీ ” అని ప్రశ్నించానామెను.

ఉపన్యాసాని కేముందండీ—రాత్రికి కూర లేదు. చెప్పడానికొచ్చాను. ” అంది యేమీ యెఱుఁగని దానిలాగ.

ముఖాముఖిని Her majesty మాట్లాడలేదు.

నాకు, ఆశ్చర్యం ! సంతోషం !! అవనికోపన్యాస మహిమ. ఏమీమాటలాడలేక పోయాను. ఆమెకంఠాన్ని నా బాహువులు పెనవేశినై.

ఆమె “ ఈవిషయం మాత్రం పత్రిక్కి యివ్వకండి ” అంది.

ఆమె ఆజ్ఞాపించిందే కాని యివ్వకుండా వుండడానికి నామనసు కూరటమేదీ ?

[వెంటనే వ్యాసంవ్రాశాను. చదివిచూచాను. Her majesty Curtain Lecture లో అసంభవం యేమీ లేదని నాకుతోచింది. ఒక్కవిషయం—ఈవ్యాసం వ్రాసేటప్పుడు కాగితాలవసరంగాపోలేదు, తేనీరవసరం కాన్పించలేదు, సిగరెట్టువాంఛ అంతకన్న లేదుగాని—.]

—మరువాడ నారాయణమూర్తి.

---

## తెనుగు టాకీలు

ఆంధ్రదేశమంతా ఒళ్ళుతెలికుండా విరగపడి పోతూంది తెనుగు టాకీలమీద. బాగున్నా, ఓగున్నా ఒక్కొక్కదాన్ని పదేపదే విసుగువిరామం లేకుండా, కనురెప్పలైనా మూయకుండా చూచిన మిత్రవరులు చాలమంది కొన్నికొన్నిచోట్ల కొంచెము బాగున్నా మొత్తంమీద ఒక్కటే. అనందర్భాలూ, అనవసర రాగాలూ పసలూ లేకుండా ఉంటుందేమో అంటే కాగడా వేసి వెతికినా మచ్చుకుకూడా కనపడదు. దానికి కారణాలు చాలాఉన్నాయి...........

ఆంధ్రదేశంలో యిప్పటివరకూ ఒక్కటేనా ఫిలిం పరిశ్రమాలయం లేకపోవడంచాత మనయాక్టర్లను కొలహాపూరుగాని, బొంబాయికాని కలకత్తాకాని తీసుకు పోతున్నారు ఫిలింకంట్రాక్టర్లు. యిప్పటికి బయలుదేరింది ఆంధ్రుల యాజమాన్యంతో ఆంధ్రదేశములో కాకపోయినా అరవదేశంలో నైనా, చెన్నపట్నంలో......

అందువల్ల మనఆంధ్ర నటీనటకులకు ఆయాచోట్లవాతావరణస్థితులు, అచ్చటసీమ, భోజనము అనుకూలించక అనేకవిధములుగా అవస్థపడుతున్నారు పాపం. ప్రత్యేకంగా నటీమణులు ఫిలింలో పేరు సంపాదించటానికి అనేక అక్రమాలకు తలయొగ్గవలసి వస్తూంది. లేకపోతే డైరక్టర్లు మొదలగువారు వారివిషయంలో శ్రద్ధగా పనిచెయ్యరు. ఆపాత్రకు ఎంతప్రాముఖ్యతయివ్వాలో అంతా యివ్వరు.

ఇప్పటివరకూ వచ్చిన మన తెనుగు టాకీలు అన్నీ (ఒకచింతామణీతప్ప) పురాణగాథలే కాబట్టి ఫిలిం తీసే కథను వ్రాయుకవులు ఆయాకాలమానపరిస్థితులనుబట్టి కథాకాలమునాటి శైలిని వ్రాయకపోవుట. సేవకునకు రాజునకు ఒకేవిధముగు శైలిని ఉపయోగించుచున్నారు. ఇవిగాక